టీబీ, హెచ్ఐవీ వ్యాధులపై అవగాహన

పూడూరు, మార్చి 5: ప్రతి ఒక్కరూ టీబీ, హెచ్ఐవీ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని వైఆర్జీ కేర్ జోన్ సూపర్‌వైజర్ రాములు పేర్కొన్నారు. బుధవారం పూడూరు మండలం చన్గోముల్ ప్రాథమిక సబ్ సెంటర్‌లో టీబీ, హెచ్ఐవీ తదితర వ్యాధులపై వైఆర్జీ కేర్ సంస్థ ఆధ్వర్యంలోఅవగాహన కల్పించారు. హెచ్ఐవీ వ్యాధి కేవలం ఇద్దరి కలయికతోనే కాకుండా ప్రమాదాలు జరిగినప్పుడు రక్త మార్పిడి చేస్తేకూడా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. రక్త పరీక్షలు చేయించుకొని హెచ్ఐవీ వ్యాధి ఉన్నట్లు తెలితే సరైన మందులు వాడడంతో జీవితకాలాన్ని పెంచుకునే అవకాశం ఉంటుందని వివరించారు. బుధవారం చన్గోముల్ గ్రామంలో 53 మందికి పరీక్షలు నిర్వహించినట్లు వివరించారు. హెచ్ఐవీ, టీబీ వ్యాధులకు సంబంధించిన మందులు ప్రభుత్వ దవాఖానలో, ఏఆర్టీ సెంటర్‌లో లభిస్తాయని వివరించారు. కార్యక్ర మంలో ఏఎన్ఎం పద్మ, సీహెచ్ సుధ, ఆశ వర్కర్ పాల్గొన్నారు.

కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

పులిచింతల మడుగు తండాలో కార్యకర్తల భేటీ

ధారూరు, మార్చి 5: ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ ధారూరు మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండల పరిధిలోని గురుదోట్ల ఎంపీటీసీ పరిధిలోని గురుదోట్ల, అంపల్లి, పులిచింతల మడుగు తండాలో కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నిలదీస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు, ఎంపీటీసీలను గెలిపించుకోవాలన్నారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకుడు కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ బలపరిచిన నాయకులను గెలుపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు రాములు, అంజయ్య, దేవేందర్ నాయక్, గోరెమ్మ, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మనోవికాసానికి సైన్స్‌ఫెయిర్ దోహదం



చౌడాపూర్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌ఫెయిర్‌ను ప్రారంభిస్తున్న ఎంఈవో రాంచందర్

కులకచర్ల, మార్చి 5 : విద్యార్థుల మనోవికాసాభివృద్ధికి సైన్స్‌ఫెయిర్ దోహదపడుతుందని చౌడాపూర్ ఎంఈవో రాంచందర్ అన్నారు. చౌడాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి ఆధ్వర్యంలో బుధవారం సైన్స్‌ఫెయిర్ కార్యక్రమాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్‌పరంగా విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందన్నారు. సైన్స్‌ఫెయిర్ ద్వారా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మానవశరీరంలో ఉన్న అన్ని అవయవాలను తయారు చేసి ప్రదర్శించి ఆకట్టుకున్నారు. వారి సృజనాత్మకతను చాటుకున్నారు. ఈ ప్రదర్శనను లింగంపల్లి, చౌడాపూర్, మందిపల్, మక్తవెంకటాపూర్, వీరాపూర్, కొత్తపల్లి తండా ఉపాధ్యాయులు, విద్యార్థులు తిలకించారు. కార్యక్రమంలో చౌడాపూర్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అలివేలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఫుడ్‌ఫెస్టివల్‌లో భాగంగా వివిధ ఆహారపదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

■ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధింపు ■ స్పెషల్ స్క్వాడ్ బృందాల తనిఖీ

పరిగిలో పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

కొడంగల్: హాల్‌టికెట్ నంబర్లు చూసుకుంటున్న విద్యార్థులు

పరిగి, మార్చి 5 : పరిగిలోని అయిదు పరీక్షా కేంద్రాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష ప్రశాంతంగా కొనసాగింది. అయిదు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1416 మంది విద్యార్థులకుగాను 1354 మంది హాజరవగా 62 మంది గైర్హాజరయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొత్తం 548 మంది విద్యార్థుల కుగాను 514 మంది హాజరవగా 34 మంది గైర్హాజరయ్యారు. విజ్ఞాన్ జూనియర్ కళాశాల కేంద్రంలో 232 మందికిగాను 226 మంది హాజరవగా ఆరుగురు గైర్హాజరయ్యారు.సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 195 మందికిగాను 191 మంది హాజరవగా నలుగురు గైర్హాజరయ్యారు. గ్లోబల్ జూనియర్ కళాశాల కేంద్రంలో 213 మందికిగాను 203 మంది హాజరవగా 10 మంది గైర్హాజరయ్యారు. పల్లవి జూనియర్ కళాశాల కేంద్రంలో 228 మందికిగాను 220 మంది హాజరవగా 8 మంది గైర్హాజరయ్యారు.

తాండూరు: తాండూరులో ఏర్పాటు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని రెండు కేంద్రాలు, సింధూ బాలికల జూనియర్ కళాశాల, సిద్ధార్థ జూనియర్ కళాశాల, భాష్యం జూనియర్ కళాశాల, సోషల్ వెల్ఫేర్, మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన 7 పరీక్షా కేంద్రాల్లో మొదటి సంవత్సరం ఫస్ట్ లాంగ్వేజ్ జనరల్ 1743 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 37 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరు కావడంతో 1706 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు కస్టోడియన్ కృష్ణయ్య, కిష్టప్ప తెలిపారు. అదే విధంగా ఒకేషనల్‌కు చెందిన 593 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా తొమ్మిది మంది విద్యార్థులు గైర్హాజరు కావడంతో 584 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు తెలిపారు.

పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక అధికారులతో పాటు పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తించారు. సెంటర్ల దగ్గర 144 సెక్షన్ విధించడంతో పాటు పోలీస్ అధికారులు, స్పెషల్ స్క్వాడ్ బృందాలు పరీక్ష కేంద్రాలను పరిశీలించాయి.

కొడంగల్: కొడంగల్ స్థానిక జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. బుధవారం మొదటి సంవత్సరా నికి చెందిన తెలుగు, హిందీ, ఉర్దూ పరీక్ష జరిగింది. మొత్తం 612 మంది విద్యార్థులు హజరుకావాల్సి ఉండగా 10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్షల పర్యవేక్షకుడు మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ విజయ్‌కుమార్ సందర్శించారు.

కులకచర్ల : మండల కేంద్రంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు 280మంది విద్యార్థులకుగాను 235మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, శ్రీరామలింగేశ్వర జూనియర్ కళాశాలలో 222మంది విద్యార్థులకు 219మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు రామలింగేశ్వర జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ కామేశ్వరి, వివేకానంద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

మర్పల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షకు 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.. ఆదర్శ పాఠశాల, ఒకేషనల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెందిన 219 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 208 మంది హాజరయారని 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలి

కులకచర్ల, మార్చి 5 : పన్నులు చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇంటి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం ద్వారా అభివృద్ధికి నిధులు రావాలంటే గ్రామంలోవందశాతం పన్నులు చెల్లించాలని అలాంటప్పుడే పంచాయతీలకు అభివృద్ధి నిధులు ప్రభుత్వం ద్వారా వస్తాయని అన్నారు. ప్రతి ఇంటికీ పన్ను చెల్లించాలని అన్నారు. పన్నులు చెల్లించి గ్రామస్తుల కృషితో మరికల్ గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. గ్రామంలో మౌళిక సదుపాయాలు వచ్చే విధంగా ప్రజలు పన్నులు చెల్లించి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి పన్నులు వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపటి నుంచి వార్షికోత్సవాలు

కులకచర్ల, మార్చి5 : ఈ నెల 7వ తేదీ నుండి 9వ తేదీవరకు బండవెల్కిచర్ల గ్రామంలో రుక్మిణీ పాండురంగస్వామి 22వ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కరణం నాగేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు గ్రామానికి చెందిన కుర్వ లక్ష్మమ్మ వెంకట య్య అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



మరికల్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కులకచర్ల, మార్చి 5 : అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్పటి అశోకుమార్ ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కండ్లల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. చౌడాపూర్ మండలం మల్కాపూర్ నుంచి కామారం వరకు రూ.కోటీ 25లక్షల వ్యయంతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. మల్కాపూర్ గ్రామంలో రూ. 10లక్షల వ్యయంతో వేసే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. బంగరంపల్లి గేట్ నుండి మల్కాపూర్ గ్రామం వరకు రూ. 2కోట్ల 25లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. బంగరంపల్లి గ్రామంలో రూ. ఐదలక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. మరికల్ గ్రామంలో రూ. 20లక్షల వ్యయంతో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన, రూ. 10లక్షల వ్యయంతో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన, నాలుగు లక్షల వ్యయంతో నిర్మించే ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన, ఆరులక్షల వ్యయంతో యాదవ కమ్యూనిటిహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మరికల్ గ్రామంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో కులకచర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్మోహన్‌శర్మ, కులకచర్ల పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తహసీల్దార్ ప్రభులు, ఎంపీడీవో సూపరింటెండెంట్ సురేశ్, మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మెగాహెల్త్ క్యాంప్ విజయవంతం

యాలాల, మార్చి5: మండల పరిధిలోని ఆర్‌బీఓఎల్‌లో మండల వైద్యాధికారి జగదీశ్వరి, డా.శిరీష నేతృత్వంలో బుధవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆ కంపెనీ సీఈవో శ్రీనివాస్ రెడ్డి పాల్గొని వైద్య సేవలపై ఫ్యాక్టరీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైరల్ మార్కర్ టెస్ట్ ద్వారా హెపటైటిస్ బీ,సీ, హెచ్‌పీవీ, హ్యూమన్ ఇమ్యునోడెఫిషియెన్సీ వైరస్ టెస్ట్‌లతో పాటు ఏఆర్‌టీ, టీబీపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... వైరల్ మార్కర్ టెస్ట్ ద్వారా రక్తంలోని నిర్దిష్ట మార్కర్‌లను గుర్తించవచ్చన్నారు. వైరల్ ఇన్‌ఫెక్షన్‌లు ఉన్నాయో లేవో తెలుసుకోవచ్చన్నారు. తద్వారా వైద్యులు రోగులకు సరైన చికిత్సను అందించే వీలుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్‌కే కౌన్సిలర్ పర్వతాలు, కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బంట్వారం, మార్చి 5: విద్యార్థి జీవితంలో పదవ తరగతి అతి ముఖ్యమైన అడగు అని, అలాంటి ఈ మొదటి అడుగును ప్రతి విద్యార్థి మంచి ప్రతిభను సాధించేలా కష్టపడాలని ఏఎంసీ చైర్మన్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలో కేజీబీవీ, మాడల్ స్కూల్ తదితర పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రథమ బహుమతి

బషీరాబాద్, మార్చి 5 : గొట్టిగఖుర్దు కాంప్లెక్స్ స్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో కుప్పకోట్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి మొదటి బహుమతి సాధించి నట్లు హెచ్ఎం మౌలానా బుధవారం తెలిపారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉన్న వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు రకరకాల ప్రాజెక్టులు తయారుచేసి ప్రదర్శించారు. ఇందులో కుప్పన్‌కోట్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థి శ్రీనివాస్ తయారు చేసిన వాటర్ ఫిల్టర్ ప్రదర్శన మొదటి బహుమతిగా నిలిచింది. దీంతో శ్రీనివాస్‌ను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, ఎంఈవో రాములు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పార్వతీదేవి అభినందించారు.

కంకర రోడ్డును బీటీగా మార్చాలి

ధారూరు, మార్చి 5: మండల పరిధిలోని గడ్డమీది గంగారం-కుక్కింద హైస్కూల్ వరకు గ్రా మాల మధ్య ఉన్న కంకర రోడ్డుతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే కంకర రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని గడ్డమీది గంగారం గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించి కంకర వేశారు..అంతలోనే ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పనులు ఆపివేశారు అనంతరం ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా రాజాపూర్-మోమిన్‌ఖుర్దు గ్రామాల మధ్య ఉన్న కంకర రోడ్డు, కుక్కింద గేట్-గడ్డమీది గంగారం గ్రామాల మధ్య ఉన్న కంకర రోడ్డులను బీటీ రోడ్డులుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిచో ధారూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా చేయవలసి వస్తుందని హెచ్చరించారు.

చెక్కుల పంపిణీ రేపటికి వాయిదా

బషీరాబాద్, మార్చి 5 : ఈ నెల 6న పంపిణీ చేయాల్సిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్య క్రమం రేపటికి (ఈ నెల 7కు) వాయిదా పడినట్లు తహసీల్దార్ వెంకటేశ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ కార్యాలయంలో 11 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 59 మం ది లబ్ధిదారులకు గాను రూ. 5,906, 844 కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేస్తారన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఆయా శాఖలకు చెందిన అధికారులు హాజరు కావాలని కోరారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునదేమనగా, నా క్లయింట్ 1) శ్రీమతి పాలడుగు క్రిష్ణ అలేఖ్య భర్త పాలడుగు రామ క్రిష్ణ చైతన్య, నివాసం: ఫ్లాట్ నెం. ఎ101, అలేఖ్య పామ్‌వుడ్స్, నానక్‌రాంగూడ, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500032 మరియు 2) శ్రీ మొదడుగు సేతు క్రిష్ణ కిరణ్, తండ్రి నాగేశ్వర్ రావు మొదడుగు, నివాసం: 12-14-29, ఫ్లాట్ నెం.101, ఆర్‌కే హోమ్స్, కొత్తపేట, గుంటూర్, ఆంధ్రప్రదేశ్-522001 వారు రంగాపూర్ H/o నందిగామ గ్రామం, నందిగామ మండలం, రంగారెడ్డి జిల్లా (గతంలో మహబూబ్‌నగర్ జిల్లా) వద్ద సర్వే నెం.278 (పాత నెం.271)లో 1200 చ.గజాలు విస్తీర్ణం, ది డొమినియన్-IIలో ప్లాట్ నెం.141 (**సరిహద్దులు: ఉత్తరం:** రోడ్, **దక్షిణం:** ప్లాట్ నెం.140, **తూర్పు:** 33'-0'' వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నెం. 142)ను యజమానులు శ్రీ వింజమూరి అనంత క్రిష్ణ మరియు శ్రీమతి వింజమూరి రమాదేవి వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు మరియు టోకెన్ అడ్వాన్స్ చెల్లించి అమ్మకం ఒప్పందం కుదుర్చుకున్నారు.

ఎవరేని వ్యక్తి/వ్యక్తులు/ ఇన్‌స్టిట్యూషన్స్ పై సదరు లావాదేవీకి సంబంధించి ఏవేని అభ్యంతరాలు లేదా క్లెయిలు కలిగి ఉన్నచో అన్ని సంబంధిత మెటీరియల్ పేపర్స్‌తో సదరు ప్రచురణ తేదీనుండి 10 రోజులలోగా దిగువ సంతకందారును సంప్రదించండి, ఆతరువాత ఎలాంటి క్లెయిలు అనుమతించబడవు మరియు సదరు లావాదేవీ పూర్తిచేయబడును.

సం/- ఎ.లక్ష్మి కాంతం, అడ్వకేట్
ఇం.నెం.1-2-213/1, MCH వార్డ్ ఆఫీస్ లేన్,
దోమలగూడ, హైదరాబాద్-29

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

తాండూర్ బ్రాంచి (sol id: 05651 మహబూబ్‌నగర్ రీజియన్, 1-2-159/డి, గంజ్, చించోలి రోడ్, తాండూర్-501141, ఫోన్: 8511323132, ఇమెయిల్: ubin0805653@unionbankofindia.bank

Ref: 05651/SARFAESIA/Sale Notice/23924341-4/2024-25 Date: 24-02-2025

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)

దిగువ వారికి: రుణగ్రహీత(లు)/ దరఖాస్తుదారు: మెసర్స్ ఇలాహి ఫిల్లింగ్ స్టేషన్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని యాజమాని: **శ్రీ హబీబ్ ఖాన్ తండ్రి అబ్దుల్ అజీజ్ ఖాన్,** యూనిట్ చిరునామా: సర్వే నెం.57, మల్‌రెడ్డి పల్లి హైదరాబాద్ రోడ్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-501141.
నివాస చిరునామా: ఇం.నెం.7-3-1/1, సీతారాంపేట్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-501141.
మొబైల్ నెం.7989136565.

యాజమాని: శ్రీ హబీబ్ ఖాన్ తండ్రి అబ్దుల్ అజీజ్ ఖాన్, మెసర్స్ ఇలాహి ఫిల్లింగ్ స్టేషన్ యాజమాని, యూనిట్ చిరునామా: సర్వే నెం.57, మల్‌రెడ్డి పల్లి హైదరాబాద్ రోడ్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-501141.
నివాస చిరునామా: ఇం.నెం.7-3-1/1, సీతారాంపేట్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-501141.

కోఆబ్లిగెంట్-1: శ్రీ అర్మాన్ ఖాన్ తండ్రి శ్రీ హబీబ్ ఖాన్ ఇం.నెం.7-3-1/1, సీతారాంపేట్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-501141.

కోఆబ్లిగెంట్-2: శ్రీ ఆర్జూ ఖాన్ తండ్రి శ్రీ హబీబ్ ఖాన్ ఇం.నెం.7-3-1/1, సీతారాంపేట్, తాండూర్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ-501141.

సర్/మేడమ్,

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు శ్రీ హబీబ్ ఖాన్ తండ్రి అబ్దుల్ అజీజ్ ఖాన్‌కు చెందిన ఆస్తి యొక్క విక్రయం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తాండూర్ శాఖ (Sol id: 05651), గంజ్, చించోలి రోడ్, తాండూర్-501141, సెక్యూర్డ్ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **04.04.2023** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **20.09.2023న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

ఆస్తి షెడ్యూల్

శ్రీ హబీబ్ ఖాన్ తండ్రి అబ్దుల్ అజీజ్ ఖాన్‌కు చెందిన, తెలంగాణ-501141, వికారాబాద్ జిల్లా, తాండూర్ మున్సిపాలిటి పరిధిలో తాండూర్ మున్సిపాలిటి, మల్‌రెడ్డిపల్లి గ్రామం, బ్లాక్ నెం.1, వార్డ్ నెం.2, సర్వే నెం.51లో 786 చ.గజాలు విస్తీర్ణం, పెట్రోల్ పంప్ స్ట్రక్చర్‌తో భూమి యావత్తు, సరిహద్దులు: తూర్పు: మోసిన్ అలి ఖాన్ భూమి, పడమర: మోసిన్ అలి ఖాన్ భూమి, ఉత్తరం: మోసిన్ అలి ఖాన్ భూమి, దక్షిణం: PWD రోడ్.

ప్రదేశం: తాండూరు
తేది: 24.02.2025

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తాండూరు బ్రాంచ్ (sol ID: 05651) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Open Plot for Sale at Shadnagar, Lakshmi Garden City, Sree Durga Estates, Kamsanpally (V), Farooq Nagar, Commercial Corner (Plot No. 30), 206 Sq.yards. Price: 12,000/- per Sq.yard. Bus Depo to 5 Km. 9247775531 / 9346298485.
NT-330596

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మర్పల్లి, మార్చి 5: మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందించాలని తహసీల్దార్ మునిరోద్దీన్, ఎంపీడీవో రాజమల్లయ్య సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని, గదిలో ఉన్న బియ్యాన్ని పరిశీలించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. మంచి విద్యతోపాటు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రమీల ఉన్నారు.

యాలాల, మార్చి5: మండలం లోని తిమ్మాయిపల్లిలో రూ. పది లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను బుధవారం మండల మాజీ అధ్యక్షుడు భీమయ్య ప్రారంభించారు.కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

దోమ,మార్చి 5: మండల పరిధిలోని గుండాల గ్రామానికి చెందిన కురువ పెద్ద బసప్ప అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందాడు. విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జగత్‌రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన అంత్యక్రియల కోసం ఐదు వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు అగ్నికుమార్, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ పూర్ణయ్య, బీఆర్ఎస్ కార్యకర్తలు, మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి
తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

వీధి నాటకాలు భక్తి భావాన్ని పెంపొందిస్తాయి

దోమ,మార్చి 5 : వీధి నాటకాలు మానవులలో భక్తి భావాన్ని పెంపొందించి జీవన శైలిని మెరుగుపరుస్తాయని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే టీ రామ్మోహన్‌రెడ్డి అన్నారు.దోమ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పెద్ద తండాలో సేవాలాల్ భజన మండలి సభ్యులు మంగళవారం రాత్రి నుంచి ప్రదర్శిస్తున్న భక్త సిరియాల వీధి నాటకానికి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నాటక ప్రదర్శన పాత్రదారులను సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి నాటకాలు పూర్వ కాలం నాటి సంస్కృతీ సాంప్రదాయాలతో పాటు మానవ జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయన్నారు.అనంతరం ఎమ్మెల్యేను భజన మండలి సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ భజన మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.